క్లుప్తంగా

బాధిత కుటుంబానికి చేయూత



రఘునాథపల్లి: నిడిగొండ గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త సీహెచ్ మహేశ్వరి ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన విషయం విదితమే. కాగా, గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు నిడిగొండకు చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు వారు రూ.56 వేల నగదు అందజేసి ఔదార్యం చాటారు. మండల వైద్యాధికారి కమల్‌హసన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

'ఎస్ఎస్‌కే'లో డయాలసిస్ సేవలు ప్రారంభం



జనగామ: హనుమకొండ రోడ్డులోని ఎస్ఎస్‌కే హాస్పిటల్‌లో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సేవలను ఐఎంఏ అధ్యక్షుడు, డాక్టర్ బాలాజీ, డాక్టర్లు సుగుణాకర్‌రాజు, రంజిత్‌కుమార్, విజ్ఞశ్రీ, వినయ్ కుమార్, వంశీ గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఫ్లోరైడ్ నీటి ఫలితంగా చాలా మంది కిడ్నీ బాధితులు పెరుగుతున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం జనగామలో డయాలసిస్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. నాయకులు మల్లిగారి రాజు, గాదెపాక రామచందర్, మేడ శ్రీనివాస్, బొట్ల నరసింగరావు, మారబోయిన పాండు, గిరిమల్ల రాజు, కందుకూరి ప్రభాకర్, పార్నంది వెంకటస్వామి, ఉపేందర్, తిప్పారపు విజయ్ కుమార్, పులి శేఖర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి వానకొండయ్య జాతర




మూలవిరాట్

దేవరుప్పుల: లక్ష్మీనర్సింహస్వామి నామస్మరణతో హోలీ పర్వదినం నుంచి ఉగాది వరకూ కొనసాగే వానకొండయ్య జాతర కడవెండిలో నేటి నుంచి ప్రారంభం కానుంది. వానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి జాతర పురస్కరించుకొని హోలీ పండుగ రోజు(శుక్రవారం) ఆలయ పూజారి బీట్కూరి సంపత్‌కుమార చార్యులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండడి వెంకట్‌రెడ్డి(మోహన్‌రెడ్డి) ఇంటి నుంచి తలంబ్రాలు, ఎడ్లబండి(ప్రస్తుతం ట్రాక్టర్)పై చేనేత కార్మికులు నూతన వస్త్రాలు నేస్తుండగా కోలాటం, భక్తుల ఆటపాటతో కులమతాలకతీతంగా పెద్దఎత్తున ప్రదర్శనతో గుట్టపైకి చేరుకుంటారు.

ఇఫ్తార్ విందు

జనగామ: రంజాన్ మాసం పురస్కరించుకుని పట్టణంలోని జామియా మజీద్‌లో గురువారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. మాదంశెట్టి రమేశ్ చంద్ర, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఎండి.మాజీద్, ఎండీ అన్వర్, ఎండీ సలీం, మసిఉర్ రెహమాన్, యాకూబ్, జహంగీర్ ఉన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జోగారెడ్డి మృతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జోగారెడ్డి (ఫైల్)

రఘునాథపల్లి: నిడిగొండ పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగాల జోగారెడ్డి (62) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కాంగ్రెస్ బలోపేతానికి, గ్రామాభివృద్ధికి కృషి చేసిన జోగారెడ్డి మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, సింగపురం ఇమ్మానియేల్ రాజ్, కొళ్ల రవిగౌడ్, మాసంపల్లి లింగాజీ, క్రాంతికుమార్, తోటకూరి రమేశ్, కావటి భాస్కర్ యాదవ్, లోనె శ్రవణ్ తదితరులు నిడిగొండ చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రోదిస్తున్న బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున అంతక్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోల్ పలికారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

- ఇబ్బంది పడుతున్న అన్నదాతలు



లక్ష్మాపూర్ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్



బసిరెడ్డిపల్లిలో ఎండిన పొలంలో జీవాలను మేపుతున్న రైతు

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 18 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నా మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ 133 బై 11 కేవీ సబ్ స్టేషన్‌లో అందుకు భిన్నంగా ఉంది. ప్రతి రోజు ఇచ్చే విద్యుత్‌లో ఉదయం రెండు గంటలు కరెంట్ కట్ అవుతోంది. వచ్చే విద్యుత్ కూడా నిరంతరంగా రాకపోవడంతో పంట పొలాలు ఎండుతున్నాయి. లక్ష్మాపూర్ సబ్ స్టేషన్‌లో మూడు ఫీడర్ల ద్వారా వ్యవసాయానికి కరెంట్‌ను సరఫరా చేస్తున్నారు. కానీ ఇటీవల విద్యుత్ వినియోగం ఎక్కువై కరెంట్ ట్రిప్ అవుతోంది. ఒకే సారి మూడు ఫీడర్లకు కరెంటు సరఫరా కావడం లేదు. సబ్ స్టేషన్‌లో కేవలం 5 ఎంఏ రెండు పీటీఆర్‌లు ఉన్నా అధిక లోడ్‌తో అవి ట్రిప్ అవుతున్నాయి. దీంతో సబ్ స్టేషన్‌లో ఒక్కో ఫీడర్‌కు రెండు గంటల చొప్పున విద్యుత్ ఉదయం పూట నిలిపి వేసి రాత్రి పూట కలుపుతున్నారు. అయినప్పటికీ పీటీఆర్‌లు ట్రిప్ అవుతూ ఫ్యూజులు కాలిపోతున్నాయి. దీంతో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుండటంతో వరి పొలాలు సరిగా పారకపోడవంతో ఎండిపోతున్నాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వ్యవసాయానికి 18 గంటల నిరంతరాయంగా విద్యుత్‌ను అందించాలని అన్నదాతలు కోరుతున్నారు.

నీరందక ఎండుతున్న పంటలు..



వ్యవసాయానికి ఉదయం పూట సరిగా విద్యుత్ రాకపోవడంతో బోర్ల నుంచి నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయి. సబ్‌స్టేషన్‌లో ఓవర్ లోడ్ అని చెబుతున్న అధికారులు నివారణ చర్యలు చేపట్టాలి. లేనిచో పంట పొలాలు మొత్తం ఎండిపోయే ప్రమాదం ఉన్నది. **- కొప్పురపు శ్రీనివాస్‌రెడ్డి, రైతు, బండనాగారం**

విద్యుత్ వినియోగం పెరిగింది..

లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా పెరిగింది. దీంతో అదనపు 8 ఎంఏ పీటీఆర్ కోసం ఎస్టిమేషన్ వేసి పత్రాలను ఉన్నతాధికారులకు పంపిచాం. త్వరలోనే మరో పీటీఆర్ రాగానే లో ఓల్టేజీ సమస్యల తీరుతుంది. ఉదయం తీసిన రెండు గంటల కరెంట్‌ను వ్యవసాయానికి రాత్రి పూట కలుపుతున్నాం. **- ట్రాన్స్‌కో ఏడీఓ వేణుగోపాల్, ఏఈ రాజ్‌కుమార్**

ఎండిన వరి పంటకు పరిహారం ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

జనగామ రూరల్: జిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, జిల్లా కార్యదర్శి కనకారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఎండిన వరి కర్రలతో రైతులు, నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ.. కరువు ప్రాంతం అయిన జనగామలో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. దేవాదుల ద్వారా రిజర్వాయర్లు నింపి పంటలను కాపాడాలని కోరారు. లేదంటే రైతాంగాన్ని సమీకరించి ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈనెల 16న జిల్లాకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఎండుతున్న పంటలకు పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రకాశ్, నరేందర్, రాపర్తి రాజు, సోమయ్య, మహేందర్, రైతులు పాల్గొన్నారు.

నీళ్లివ్వకుంటే సీఎం సభను అడ్డుకుంటాం

- మాజీ ఎమ్మెల్యే రాజయ్య



రైతులతో మాట్లాడుతున్న రాజయ్య

జఫర్‌గఢ్: కాల్వల ద్వారా సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి సభను అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హెచ్చరించారు. పార్టీ బృందంతో కలసి మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో ఎండిన వరి, కాల్వలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులతో మాట్లాడారు. అనంతరం కాల్వ వద్ద రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేసి, మాట్లాడారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు రాజయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ మహేందర్‌రెడ్డి, రవి, జైపాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, నర్సింహరెడ్డి, ధనుంజయగౌడ్, నరేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న సీఎం



రఘునాథపల్లి: మాట్లాడుతున్న ఉపేందర్‌మాదిగ

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్

రఘునాథపల్లి/జఫర్‌గఢ్/జనగామ రూరల్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండానే గ్రూపు 1,2,3 ఉద్యోగాల ఫలితాలు ప్రకటిస్తూ మాదిగలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్‌మాదిగ అన్నారు. రఘునాథపల్లి, జఫర్‌గఢ్ మండల కేంద్రాల్లో ఉద్యోగ పరీక్షల ఫలితాలు వాయిదా వేయాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు నాలవ రోజుకు చేరాయి. గురువారం దీక్షలను ఉపేందర్ సందర్శించి మాట్లాడారు. మాదిగ జాతి సమాజానికి ఇచ్చిన మాటను నిలుపుకోకుండా సీఎం ద్రోహం చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా అసెంబ్లీలో వర్గీకరణ చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీక్షల్లో నాయకులు నుంచు సురేందర్, మచ్చ అబ్బయ్య, చిలుక రమేశ్, రడపాక అదాం, గాదెపాక మహేందర్, ఇల్లందుల రాంబాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో చేపట్టిన దీక్షలను సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. దీక్షలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేశ్, పైస రాజశేఖర్, గువ్వల రవి పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతున్న గట్టయ్య

- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గట్టయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈనెల 16న స్టేషన్‌ఘన్‌పూర్‌లో చేపట్టనున్న సీఎం సభకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, ముదిరాజ్ మహాసభ ఘన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బూర్ల శంకర్, నీల రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



జనగామ: స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

జనగామ/కొడకండ్ల/జఫర్‌గఢ్/పాలకుర్తి/లింగాలఘణపురం/దేవరుప్పుల/జనగామ రూరల్: జిల్లాలోని పలు పాఠశాలల్లో గురువారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓలు, హెచ్ఎంలు మాట్లాడుతూ స్వయంపాలనతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడుతుందన్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ నీటి వృథాను అరికట్టాలి

జనగామ రూరల్: ప్రతి ఒక్కరూ నీటి వృథాను అరికట్టి భూగర్భజలాలు అడుగంటకుండా చూడాలని భూగర్భ జల శాఖ జిల్లా జియాలజిస్ట్ చిందం నర్సింహులు అన్నారు. గురువారం మండలంలోని పెద్దపహాడ్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన భుగర్భ జలాల లభ్యత నిర్వాహణ, అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా జియలజిస్ట్ ప్రసాద్, జీపీ కార్యదర్శి శ్యామల, ఏఈఓ మమత, మార్కు సొసైటీ అధ్యక్షుడు పోరెళ్ల విప్లవ కుమార్, లక్ష్మయ్య, అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'క్షమాపణ చెప్పాలి'

పాలకుర్తి టౌన్: దూపదీప నైవేద్య సంఘం అర్చకులు ఫేక్ అర్చకులు అని అనుచిత వ్యాఖ్యలు చేసిన జోగులాంబ పీఠం ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మ తక్షణమే క్షమాపణ చెప్పలని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగు శ్రావన్‌కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. జోగులాంబ దేవాలయంలో ప్రధాన అర్చకుడిగా ఉండి అనేక అక్రమాలకు పాల్పడుతున్న ఆనంద్‌శర్మ పై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డీడీఎన్ గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలను పరిరక్షిస్తూ చాలీచాలని గౌవర వేతనంతో దేవుడి గుడిలో పనిచేస్తున్నారని వారిపై ఆనంద్‌శర్మ వ్యాఖ్యలు మంచి పరిణామం కాదని హితువు పలికారు.

బీఆర్ఎస్ నాయకుల పూజలు



మేడారంలో నాయకులు

జనగామ/జనగామ రూరల్: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, 20వ వార్డు అధ్యక్షుడు దామెర రాజు, యువజన నాయకులు అశోక్ సురేశ్, ధనరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరి అనాథవృద్ధాశ్రమంతో పాటు హైదరాబాద్ రోడ్డులోని వేద ఆయుర్వేద పంచకర్మ వెల్‌నెస్ సెంటర్‌లో గంగాభవానీ, జీవన్ గ్రీన్ హోప్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్, యాదలక్ష్మి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, మొక్కలు నాటి, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పండ్ల పంపిణీ, ముస్లింలకు ఇఫ్తార్ విందును బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేశారు. రమేశ్, ధర్మపురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరికి మాతృ వియోగం



సత్తెమ్మ(ఫైల్)



తల్లి పాడెమోస్తున్న ప్రతాప్‌రెడ్డి

జనగామ: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి సత్తెమ్మ (87) గురువారం తెల్లవారు జాము మృతి చెందారు. స్వగ్రామం మద్దూరు మండలం నర్సాయపల్లిలో సత్తెమ్మ అంత్యక్రియలను నిర్వహించారు. నియోజకవర్గంలోని 8 మండలాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, ఏఎంసీ చైర్మెన్లు, మండల, గ్రామ కమిటీల ప్రతినిధులు నర్సాయపల్లికి చేరుకుని సత్తెమ్మకు నివాళులర్పించి, కొమ్మూరిని పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సీడ్స్, ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, బీసీ కమీషన్ సభ్యురాలు బాలలక్ష్మి, నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, సింగపురం ఇమ్మానుల్‌రాజ్, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, కంచ రాములు, వేమల్ల సత్యనారాయణ, ఎర్రమల్ల సుధాకర్, నల్ల శ్రీరాము లు, కామిడి జీవన్‌రెడ్డి, శివ, దిలీప్‌రెడ్డి, బోనాసి క్రాంతి, దాసరి క్రాంతి ఉన్నారు.

సీఎం సభను జయప్రదం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బెలిదె వెంకన్న



మాట్లాడుతున్న బెలిదె వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 16వ తేదీన మండలంలోని శివునిపల్లిలో చేపట్టనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ రాష్ట్రనాయకుడు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా అన్నారు. ఈనెల 16వ తేదీన స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి సభను పురస్కరించుకుని మండలంలోని తానేదార్‌పల్లి, విశ్వనాథపురం, చంద్రుతండా గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడారు. ఈనెల 16న సేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఉంటుందని, రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. సభ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమావేశంలో మంతెన ఇంద్రారెడ్డి, దుంపల పద్మారెడ్డి, అక్కిరెడ్డి సంపత్‌రెడ్డి, గాదె సుధాకర్, కంజర్ల అశోక్, సాగర్‌రెడ్డి, లింగారెడ్డి, చుక్క రమేష్, దయాకర్, గడెం కుమార్, దుంపల సురేష్‌రెడ్డి, కృష్ణంరాజు, గాదె అనీల్, మహిపాల్‌రెడ్డి, భాస్కుల రజిత, మాచర్ల ఉప్పలయ్య, అనీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోస్టల్ అధికారిపై విచారణ

జనగామ రూరల్: వెంకిర్యాల గ్రామ పోస్టల్ అధికారిపై గురువారం జనగామ ఏఎస్పీ జస్వీందర్ కుమార్ విచారణ చేపట్టారు. మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన ఈర్ల అనూష పోస్ట్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గత ఏడాది జూలై 25వ తేదీన పోస్టాఫీసుకు వచ్చిన గ్రామానికి చెందిన నవీన్‌పై, ప్రజలపై దురుసుగా ప్రవర్తించిచడం, అలాగే మృతుల పెన్షన్ కాజేస్తున్నారని ఆరోపిస్తు అనూషపై పలువురు జనరల్ చీఫ్ పోస్ట్ మాస్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా, గురువారం విధులు నిర్వహిస్తున్న అనూషను ఏఎస్పీ విచారించారు. ఇరుపక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

'వాల్మీకి బోయ'లను ఎస్టీలో చేర్చొద్దు

పాలకుర్తి టౌన్: బీసీ కులాల జాబితాలో ఉన్న వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చాలని బీజేపీ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్‌లో మాట్లాడారని, వాల్మీకి బోయాలను ఎస్టీలో కలిపితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలంగాణ ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ద్వారా గిరిజనుల విద్వేషాలకు పాల్పడ్డారని, ఇప్పుడు డీకే అరుణ ద్వారా వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చడానికి కుట్రలు చేస్తే గిరిజనులు ఉద్యమం చేపడతారన్నారు.

మహిళలపై దాడులను అరికట్టడంలో విఫలం

జనగామ రూరల్: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని విమర్శించారు. ఐద్వా 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఐద్వా జెండాను మోకు భవాని ఆవిష్కరించి మాట్లాడారు. చింతల శ్రీలత, బండ రమాదేవి, ఎర్ర అనిత, దేవులపల్లి సౌదర్య, సుంచు ప్రభావతి, ఊర్మిల, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసి సీఎం రావాలి



స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చేసిన హామీలు నెరవేర్చిన తర్వాతనే స్టేషన్‌ఘన్‌పూర్‌కు రావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యుగేందర్ రెడ్డి, రమణ, ప్రదీప్, నాగేష్, రజనీకర్, శ్రీనివాస్, సందీప్ సురేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీరప్ప ఉత్సవాలు

బచ్చన్నపేట: తమ్మడపల్లి గ్రామంలో గొల్లకురుమ సంఘం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం ఒగ్గు బీర్ల పూజార్లు బీరప్ప దేవుడు, గారడి వేషధారణలతో కథలు చెప్పారు. ఈ సందర్భంగా అందరూ చల్లగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, గ్రామ మాజీ సర్పంచ్ మేకల కవితరాజులు.. బీరప్ప పండుగకు రూ.1,16,116 విరాళాన్ని అందించారు. కుల పెద్దలు రాములు, ఒగ్గు బీర్ల కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చాలి

రఘునాథపల్లి: నిడిగొండ వద్ద జాతీయ రహదారి పక్కనే ప్రమాదకరంగా ఉన్న బావిని వెంటనే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. రాపర్తి రాజు, మహేందర్ ఉన్నారు.

ఐక్యంగా పనిచేయాలి

బచ్చన్నపేట: డిమాండ్ల సాధన కోసం భవన నిర్మాణ రంగ కార్మికులు ఐక్యంగా పనిచేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో కొమ్మగళ్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా జేరిపోతుల రాజును ఎన్నుకున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రఘునాథపల్లి: ఎల్లారెడ్డిగూడెం శివారులోని కాండ్ల వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ గురువారం తెలిపారు. గడ్డం జోజి, కన్నా ఉపేందర్, పల్లపు ప్రవీణ్‌లు ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసుకొన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

నర్మెట: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలోని జామాయిల్ తోటకు గురువారం ఉదయం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో మంటలు చెలరేగాయి. తోటను ఆనుకొని నివసించే ఇళ్లు ఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పినది.

ప్రభుత్వ పాఠశాలల్లో హోలీ సంబురాలు

దేవరుప్పుల: మండలంలోని మాధాపురం, కడవెండి, ధారావత్‌తండా, అప్పిరెడ్డిపల్లె తదితర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు హోలీ పండుగ ముందస్తు సంబురాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలి

బచ్చన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక పూట సెలవుతో పాటు మే నెలలో ఇచ్చే టీహెచ్ఆర్‌కు అనుమతి ఇవ్వాలని ఆ సంఘం నాయకులు ఎల్లమ్మ, రేణుక కోరారు. ఈ మేరకు గురువారం అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితారామచంద్రన్, కమిషనర్ కాంతి వెస్లీకి వినతి పత్రాన్ని అందించారు.

సీఎం సభను విజయవంతం చేయండి

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు నిర్వహించే సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పుల్ల విక్రంగౌడ్ పిలుపు నిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జఫర్‌గఢ్: చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తమ్మడపల్లి (జి)గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలప్రకారం.. గ్రామానికి చెందిన గాదె యాదగిరి (40) ఇంటిపక్కన ఉన్న మర్రిచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన స్థానికులు పోలీసుకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. యాదగిరి మృతికి గల కారణాలు తెలియరాలేదు.

ఆర్థిక ఇబ్బందులతోనే తాపీమేస్త్రీ..

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన తాపీమేస్త్రీ బాకీ ఉప్పలయ్య ఆర్థిక ఇబ్బందులతోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో అనుమానస్పదంగా మృతి చెందిన ఉప్పలయ్య విషయమై తల్లి దానమ్మ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

జనగామ రూరల్: జిల్లాలో నీరందక పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ ఆధ్వర్యాన నాయకులు హైదరాబాద్‌లో ఎంపీ ఈటల రాజేందర్ వినతిపత్రం అందజేశారు.

ఎన్నిక

పాలకుర్తి: ఈరవెన్ను గ్రామ ఆర్యవైశ్య సంఘం కమిటీని మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనంతుల కృష్ణమూర్తి, కార్యదర్శిగా పురుషోత్తం, కోశాధికారిగా రాజయ్య ఎన్నికయ్యారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: సముద్రాల జెడ్పీఎస్ఎస్ పూర్వ విద్యార్థులు గుండె రామ్‌లక్ష్మణ్ వారి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను గురువారం పంపిణీ చేశారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్న సదర్‌లాల్

రఘునాథపల్లి: వేసవిలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని ఎన్పీడీసీఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సదర్‌లాల్, చీఫ్ ఇంజనీర్ రాజుచౌహాన్ సూచించారు. గురువారం మండలంలోని కంచనపల్లి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆటర్నెట్ లైన్ పనులు పరిశీలించడంతోపాటు, రూ.10 లక్షల విలువైన బ్రేకర్ బిగించగా దానిని పరిశీలించి చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ.. అదనపు బ్రేకర్‌తో 24 గంటల విద్యుత్ నిరంతరం ఉంటుందని, ఫీడర్లకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. జనగామ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీఈ అనిల్, ఏఈ రాహుల్ ఉన్నారు.

బాలికల రక్షణకు కరాటే దోహదం

జనగామ రూరల్: బాలికల రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరం అని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ రాణి అన్నారు. గురువారం మండలంలోని చౌడరం కేజీబీవీలో బాలికల ఆత్మరక్షణ కోసం సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ కార్యక్రమంతో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మూడు నెలలు కరాటే, సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పీఈటీ మాధవి, ఉపాధ్యాయులు శ్రీలత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.